క్లుప్తంగా

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ



నివేదిక చదువుతున్న ఎస్‌ఆర్‌పీలు

అద్దంకి: సంతమాగులూరు మండల పరిధిలోని గ్రామాల్లో 2021–22 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులపై మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సామాజిక ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల వారీగా జరిగిన పనులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్వామా పీడీ శంకర్ నాయక్ హాజరయ్యారు. డీవీవో శోభన్‌బాబు, ఎస్ రాజేశ్, జెడ్పీటీసీ అడవి శ్రీనివాస్, ఎంపీడీవో సాంబశివరావు, ఏపీవో బాలకృష్ణనాయక్, ఎస్‌ఆర్‌పీ చిన్నబ్బాయి, సర్పంచ్ గురుయాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సత్యసాయి ట్రస్ట్ నిరంతరం కృషి



విద్యార్థులకు సూచనలు అందిస్తున్న సురేంద్ర

చీరాల టౌన్: సమాజ సేవా కార్యక్రమాలతో పాటుగా విద్యాభివృద్ధికి సత్యసాయి సేవా ట్రస్ట్ ముందుంటుందని సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేంద్ర తెలిపారు. మంగళవారం మండలంలోని రామకృష్ణాపురం గ్రామ పంచాయతీలోని ఎంఎస్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2 లక్షలతో నిర్మించిన భోజనశాలను ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన సురేంద్ర మాట్లాడుతూ భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులతో సమాజ సేవా కార్యక్రమాలు, విద్యాభివద్ధికి తమవంతుగా సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం బి.నాగమల్లేశ్వరరావు, న్యాయవాది బి.హేమంత్‌కుమార్, జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ రాంబాబు, సీఈసీ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్, స్కూల్ ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

తిరునాళ్లలో ముందస్తు వేడుకలు



వైఎస్సార్ సీపీ విద్యుత్ ప్రభ

బల్లికురవ: భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న ఈర్ల గంగమ్మ తిరునాళ్లలో భాగంగా మంగళవారం రాత్రి బల్లికురవలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ముందస్తు వేడుకలు నిర్వహించారు. గురువారం జరిగే ఈర్లగంగమ్మ తిరునాళ్లకు బల్లికురవ, నక్కబొక్కలపాడు, పాతమల్లాయపాలెం, కొత్తమల్లాయపాలెం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ, టీడీపీ ఆధ్వర్యంలో 10 భారీ ఎలక్ట్రికల్ ప్రభల ఏర్పాటుకు అనుమతులు పొందారు. ఎన్నికల వేడుకల్లో భాగంగా నాలుగు గ్రామాల్లో పోటాపోటీగా ప్రభలు ఏర్పాటు చేయటంతో రాజకీయం వేడెక్కుతుంది. బల్లికురవలో వైఎస్సార్ సీపీ ఏర్పాటు చేసిన ప్రభలవద్ద సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

వేటపాలెం: మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని చీరాల శాసన సభ్యుడు కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయాల ప్రాంగణంలో మూడోవిడత వైఎస్సార్ ఆసరా చెక్కులను ఎమ్మెల్యే మంగళవారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కరణం మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఏటా డ్వాక్రా మహిళల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రజలకిచ్చిన హామీల మేరకు అన్ని పథకాలు అమలు చేస్తున్న ఏకైక సీఎం జగన్ మాత్రమే అని గుర్తుచేశారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నమ్మిన వ్యక్తి సీఎం జగన్ అని చెప్పారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రతి పథకం మహిళ పేర్లపైనే అమలు చేస్తున్నారన్నారు. నియోజకం ఇన్‌చార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు అత్యంత ముఖ్య ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వేటపాలెం మండల పరిధిలో 1,316 మహిళా గ్రూపులకు రూ.8.35 కోట్లు వారి బ్యాంకు ఖాతాలో వేశారని తెలిపారు. అనంతరం ఆసరా చెక్కులు పంపిణీ చేశారు. జగనన్న బడుగు వికాసం పథకం కింద మంజూరు చేసిన మూడు ఆటోలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ప్రాంగణంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీడీఓ శర్మ, సర్పంచ్ కందేటి రమణ, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, తహసీల్దార్ మహేశ్వరి, ఏపీఎం శ్రీనివాసులు, సీడీపీవో ఉమా, పీఏసీఎస్ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, పులి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, మున్నంగి అరుణ్ కుమార్, చుండూరి వాసు, జార్జి శ్యామేలు, అందే కృష్ణ బోడ్డు సుబ్బారావు, జంగిలి రాముడు, నంగు ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం, ఎమ్మెల్సీ సునీత, వెంకటేష్



హాజరైన మహిళలు

వైఎస్సార్ ఆసరా మహిళలకు అండ



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ చైతన్య

- బల్లికురవలో రూ. 8.16 కోట్లు ఆసరా చెక్కులు పంపిణీ
- ఈర్ల గంగమ్మ ఆలయ సీసీ రోడ్డును ప్రారంభించిన శాప్‌నెట్ చైర్మన్ చైతన్య

బల్లికురవ: సీఎం జగన్ మోహన్‌రెడ్డి సుదీర్ఘ పాదయాత్రతో మహిళల కష్టాలు తెలుసుకుని రుణ విముక్తలను చేస్తానంటూ ఇచ్చిన వాగ్దానం మేరకు వైఎస్సార్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం బల్లికురవలో 1097 స్వయం సహాయక గ్రూపులో 10842 మంది మహిళలకు రూ. 8.16 కోట్ల మూడో విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు, కరోనా విపత్తులో ఉన్న ఇచ్చిన మాటకు కట్టుబడి అప్పులు తీర్చుతూ మహిళల జీవనోపాధుల పెరుగుదలతోపాటు జీవితాల్లో వెలుగు నింపారన్నారు. గత నాలుగేళ్లలో మహిళల సంక్షేమానికి రూ. 2.25 లక్షల కోట్ల నిధులు కేటాయించారన్నారు. వీటిల్లో ఆసరా కింద మూడు విడతల్లో 78 లక్షల మంది మహిళలకు రూ.19178 కోట్ల అప్పును తీర్చి మహిళల హృదాయాల్లో జగనన్న చెరగని ముద్ర వేసుకున్నారని ప్రశంసించారు. రాబోయో ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం సీఎం చిత్రపటానికి చైతన్య ద్వారా మహిళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు.



ఈర్లగంగమ్మ ఆలయానికి వెళ్లే రోడ్డును ప్రారంభిస్తున్న చైతన్య

సీసీ రోడ్డు ప్రారంభం..

ఎంతో చరిత్ర కలిగిన బల్లికురవ సమీపంలో ఈర్ల గంగమ్మ ఆలయానికి వెళ్లే రోడ్డు 450 మీటర్లను ఇటీవలే మండల నిధులు రూ. 50 లక్షలతో సీసీ రోడ్డుగా అభివృద్ధి పరిచారన్నారు. చైతన్య సీసీ రోడ్డును ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, మండల పార్టీ కన్వనర్ చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, ఎంపీటీసీ సభ్యుడు చింతల అంజలిశ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఐవీ సుబ్బారెడ్డి, బాపట్ల పార్లమెంట్ యూత్ అధ్యక్షుడు కల్లి అంజనీ ప్రసాదరెడ్డి, వైఎస్సార్ క్రాంతి పథం ఏరియా కోఆర్డినేటర్ రవికుమార్, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ శీనువలి, ఏపీఎం బీ సురేంద్రబాబు, ఈవోఆర్డీ జీ సీతామహాలక్ష్మి, ఎంఈవో బీ, వీరరాఘవయ్య, సర్పంచ్‌లు, ఎంపీడీవోలు, సొసైటీ కమిటీ అధ్యక్షుడు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతికి సీఎం జగన్ కృషి



మహిళలకు చెక్కు అందజేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణమోహన్

- మూడో విడత ఆసరా రూ 5.37 కోట్లు మంజూరు
- చెక్కుల పంపిణీలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి

యద్దనపూడి: సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహిళాభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రం యద్దనపూడి వెలుగు కార్యాలయం ఆవరణలో ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో కృష్ణకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసరా పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మూడో విడతలో భాగంగా రూ.6500 కోట్లు నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. రాజకీయ ప్రమేయం లేకుండా నేరుగా మహిళల ఖాతాలలోనే నగదు జమ చేయడం అవినీతి నిర్మూలనుకు నిదర్శనం అన్నారు. పాదయాత్రలో పొదుపు సంఘాల మహిళలకు ఇచ్చిన హామీ మేరకు వరుసగా మూడోసారి ఆసరా వర్తింపజేయడం హర్షణీయం అన్నారు. మండలంలో మొత్తం 621 సంఘాలకు మూడవ విడతలో భాగంగా రూ.5.37 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పసుపు, కుంకుమ పేరుతో పొదుపు రుణాలను మాఫీ చేస్తామని చెప్పి మహిళలను మోసం చేసిందని ఆయన విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడాలను ప్రజలు గమనించాలని కోరారు. మహిళ ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పులగం రజని, జడ్పీటీసీ చుండి లక్ష్మీనారాయణమ్మ, వైస్ ఎంపీపీలు ఐమాన్ శాంసన్, చిలుకూరి నాగరత్నమ్మ, ఏపీఎం వెంకటరావు, మండల వైఎస్సార్ కేపీ సమాఖ్య అధ్యక్షురాలు ఈమని అనంతలక్ష్మి, రాష్ట్ర హిస్టరీ అకాడెమీ డైరక్టర్ జక్కిరెడ్డి సుబ్బాయమ్మ, బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మ అమ్మిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ ధూళిపాళ్ల వేణు బాబు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కొడవలి అప్పయ చౌదరి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, సీనియర్ నాయకుడు సీహెచ్ కృష్ణయ్య, రావూరి వేణుబాబు, కోడూరి నాగరాజు, మారెళ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



ఆసరా కార్యక్రమానికి హాజరైన మహిళలు

నేడు మార్టూరులో ఆసరా చెక్కుల పంపిణీ

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులో నేడు ఉదయం 10 గంటలకు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఏపీఎం రాజరత్నం తెలిపారు. కూరగాయల మార్కెట్ పక్కన గల గోడౌన్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి పొదుపు సంఘాల మహిళలు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

త్వరలో పీహెచ్‌సీ నూతన భవనం ప్రారంభం



పీహెచ్‌సీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కరణం

వేటపాలెం: నూతనంగా రూ.1.29 కోట్ల నిధులతో నిర్మించిన ఆదెమ్మ మెమోరియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని త్వరలో ప్రారంభిచనున్నట్లు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి ప్రభాకర్‌ని ఆరోగ్యకేంద్ర సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, చీరాల మున్సి పల్ వైస్‌చైర్మన్ జైసన్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

సబ్జెక్టు బోధనలకు దరఖాస్తుల ఆహ్వానం

చీరాల టౌన్: పట్టణంలోని వైఏ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పీజీ కోర్సులైన కామర్స్, కంప్యూటర్ సైన్స్, హార్టికల్చర్, జువాలజీ సబ్జెక్టులను బోధించేందుకు అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.రమణమ్మ మంగళవారం ప్రకటనలో తెలిపారు. పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండటంతో పాటుగా పీహెచ్‌డీ కలిగిన మహిళా అభ్యర్థులు ఈనెల 10 తేదీలోగా దరఖాస్తులను కళాశాలలో అందించాలని సూచించారు. వివరాలకు 94409 45039 నంబరును సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

మండపం ఏర్పాటుకు సహకరించండి



టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డిని కలిసిన నాయకులు

చీరాల టౌన్: మండలంలోని పాత చీరాల గ్రామ పంచాయతీలోని చెన్న కేశవస్వామి దేవస్థానంలో మండపం ఏర్పాటుకు కృషి చేయాలని పలువురు నాయకులు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డిని కోరారు. మంగళవారం చీరాల రూరల్ మండలంలోని గ్రామాలకు చెందిన నాయకులు ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, అంకాళరెడ్డి, అద్దంకిరెడ్డి, శివప్రసాద్‌రెడ్డి, యదలారెడ్డి, ప్రసాద్‌రెడ్డిలు విజయవాడలో సుబ్బారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కోరారు. కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన నాయకులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

పర్చూరు: మండలంలోని చింతగుంటపాలేనికి చెందిన కంది అంజిరెడ్డి అనారోగ్యానికి గురవ్వడంతో ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి విడుదల అయిన రూ.5 లక్షల చెక్కును మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ మంగళవారం పంపిణీ చేశారు. అంజిరెడ్డి స్వగృహానికి వచ్చిన ఆమంచి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తాగిపత్తి రాజశేఖర్, గ్రామ సర్పంచ్ రమణారెడ్డి, స్టేట్ హిస్టరీ అకాడెమీ డైరెక్టర్ జక్కిరెడ్డి సుబ్బాయమ్మ, కొత్త వీరారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్టారెడ్డి, సుబ్బారెడ్డిపాలెం సురేష్‌రెడ్డి, గద్దల మహేష్, కాసు పిచ్చిరెడ్డి, మున్నంగి బసివిరెడ్డి, తాటి వెంకట్రావు, ఉప్పలపాటి అనీల్‌చౌదరి, అడపా సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న ఆమంచి

6న మండల సర్వసభ్య సమావేశం

అద్దంకి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 6వ తేదీ ఉదయం 10 గంటలకు ఎంపీపీ అవిశన జ్యోతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీలు, మండల ఉపాధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, సెక్రటరీ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. గైర్హాజరైన శాఖ అధికారులపై ఉన్నతాధికారులకు చర్యల నిమిత్తం ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

రేపటి నుంచి తిరుపతమ్మ తిరునాళ్ల

వేటపాలెం: స్థానిక బైపాస్ రోడ్డు కూడలి వద్ద వేంచేసియున్న లక్ష్మీతిరుపతమ్మ, గోపయ్యల దేవస్థానం వద్ద 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు తిరునాళ్ల మహోత్సవం జరగనుందని ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తేదీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యల కల్యాణ మహోత్సవం, 7వ తేదీన అంకమ్మ తల్లి జలబిందెల మహోత్సం, 8వ తేదీన అమ్మారికి పసుపు–కుంకుమ సమర్పణ, 9వ తేదీన అమ్మవారి తిరునాళ్ల మహోత్సవం, 10న పొంగళ్లతో ఉత్సవాలు ముగింపు జరుగుతుందని తెలిపారు.

నేడు బొగ్గులకొండ ప్రసన్నాంజనేయుడి తిరునాళ్ల

బల్లికురవ: మండలంలోని కూకట్లపల్లి గ్రామ సమీపంలోని బొగ్గులకొండ వద్ద వేంచేసి ఉన్న యోగ ప్రసన్నాంజనేయస్వామి 46వ వార్షిక తిరునాళ్ల బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త తాళ్ల శివశంకరరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ అర్చకుడు ప్రసాద్‌చే ఉదయం 5 గంటలనుంచి ఆంజనేయుడికి ఆకుపూజలు, సింధూర పూజ ప్రత్యేక అలంకరణ చేపడుతున్నట్లు చెప్పారు. అనేక మొక్కుబడి ప్రభలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గ్రామంతోపాటు పరిసర గ్రామాల్లోని భక్తులు వేడుకల్లో పాల్గొనాలని ధర్మకర్త కోరారు.

ఘనంగా జిల్లా ఆవిర్భావ వేడుకలు

కారంచేడు: ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల విభజనను చేసింది నేటి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం. దీనిలో భాగంగా గత ఏడాది ఏప్రిల్ 4వ తేదీన రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజన జరిగింది. అప్పుడు ఏర్పడిన నూతన బాపట్ల జిల్లా మొదటి ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్ వెంకటరత్నం తన సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసుకొని ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో రమేష్‌బాబు సిబ్బందితో కలసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. అన్ని శాఖలలో ఆయా శాఖల అధికారులు తమ సిబ్బందితో కలసి ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రమేష్‌బాబు, తహసీల్దారు వెంకటరత్నంల ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.

చినగంజాం/పర్చూరు: బాపట్ల జిల్లా ఆవిర్భావ దినోత్సవం మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈఓపీఆర్డీ కే స్వరూపరాణి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏఈపీఆర్‌డీ దాసు, సూపరింటిండెంట్ రూతమ్మ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు. పర్చూరులోని అడుసుమల్లిలో ఎంపీడీవో లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ ఏ వెంకటేశ్వర్లు, కార్యదర్శి లక్ష్మీనరసయ్య ఉన్నారు.



మొక్కలు నాటుతున్న తహసీల్దార్, ఎంపీడీవోలు

ఆక్రమణలు వెంటనే తొలగించాలి

- అధికారులను హెచ్చరించిన ఎమ్మెల్యే కరణం

చీరాల: మున్సిపాలిటీ పరిధిలో ఎఫ్‌సీఐ గోడౌన్ నుంచి ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ వరకు ఉన్న ఆక్రమణలు తొలగించి మురుగు నీరు పారుదలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి హెచ్చరించారు. ఎమ్మెల్యేకు అందిన ఫిర్యాదుల మేరకు మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 31, 32 వార్డుల్లోని ఎఫ్‌సీఐ గోడౌన్ నుంచి జయంతిపేట, జాన్‌పేట, ఐక్యనగర్ ప్రాంతాలను ఎమ్మెల్యే పర్యటించారు. ఎక్కడైతే ఆక్రమణలు ఉన్నాయో వాటిని వెంటనే తొలగించాలని అధికారలను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కమిషనర్ రామచంద్రారెడ్డి, వైస్‌చైర్మన్ జైసన్‌బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు ఎబినేజర్, అనీల్, అరుణ్, డీఈ ఐసయ్య, సచివాలయాల ఉద్యోగులు, నాయకులు, తదితరులు ఉన్నారు.



ఆక్రమణలపై అధికారులకు ఆదేశాలు జారీచేస్తున్న ఎమ్మెల్యే కరణం

తల్లీబిడ్డల ఆరోగ్యంపై పర్యవేక్షణ

స్వర్ణ(కారంచేడు): ఏడాది వయస్సు ఉన్న బిడ్డల తల్లులు, 4వ నెల నుంచి గర్భిణులకు ప్రభుత్వం 'కిల్కారి' యాప్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకుటుందని స్వర్ణ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ హస్మప్రియ అన్నారు. మంగళవారం ఆమె మండలంలోని స్వర్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశల సమావేశంలో మాట్లాడారు. ప్రతి తల్లీ, గర్భిణికి 01244588000 నంబర్ నుంచి కాల్ వస్తుందన్నారు. ఈ కాల్‌లో తల్లీబిడ్డల ఆరోగ్య పరిస్థితులపై ప్రశ్నలడిగి, తీసుకోవాల్సిన ఆహార నియమాలు, సూచనలు, సలహాలు అందిస్తారన్నారు. ఒక వేళ కాల్ రాకపోతే ఏఎన్ఎంలు 14423 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి పూర్తి సమాచారాన్ని గర్భిణి వినేలా చేయాలన్నారు. కార్యక్రమంలో శంకర్, శారద, దేవమణిమ్మ, అనూష పాల్గొన్నారు.